# మంగళహారతి  మణిపూస

తెలుగు భాష పట్ల అపరిమితమయిన అభిమానం ఉన్న శ్రీ ఎన్.పీ.ఎస్.ఎన్. మూర్తిగారు సేకరించి పంపించిన ఈ జానపద సాహితీ మణిపూస చూడండి. మంగళహారతి పాటల వర్గంలోకి వస్తుంది అని మూర్తి గారు తెలియచేశారు. మూర్తిగారు లాంటి వారు ఇంకా మరింత మంది మన భాష కోసం చేస్తున్న ఈ చిన్ని మహాయజ్ఞంలో పాలుపంచుకోవాలి అని కోరుకుంటూ, ఈ హారతి పాటని పంపించినందుకు మూర్తిగారికి ధన్యవాదాలు

కైలాసగిరి నుండు ఆదిదంపతులు
    సత్యముగ బ్రోవు ఈ దంపతులను !
పుత్రులను పౌత్రులను ఇచ్చేటి పార్వతి
    సత్యముగ బ్రోవు ఈ దంపతులను !
సిరిసంపదలను ఇచ్చేటి మహాలక్ష్మి
    సత్యముగ బ్రోవు ఈ దంపతులను !
అభయానందములు ఇచ్చేటి ఆదిశక్తి
    సత్యముగ బ్రోవు ఈ దంపతులను !
ఈ జగమనుండు ఎల్ల దేవతలు
    సత్యముగ బ్రోవు ఈ దంపతులను !

Keywords: managaLahArati pATa, magaLa hArathi pATalu, tElugulO hArathi pATalu, hAratulu, neerAjanam



PDF created with pdfFactory trial version www.pdffactory.com